క్లుప్తంగా

ప్రిన్సిపాల్ డాక్టర్ మంగళపల్లికి జాతీయ పురస్కారం



పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ అరుణ్‌కుమార్

అమలాపురం టౌన్: స్థానిక యేడిద సత్యనారాయణ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగళపల్లి అరుణ్‌కుమార్‌కు జాతీయ స్థాయి పురస్కారం లభించింది. న్యూఢిల్లీ నేషనల్ ఎడ్యుకేషన్ బ్రిలియన్స్ (ఎన్‌ఈబీ) సంస్థ డాక్టర్ అరుణ్‌కుమార్‌ను ఆ పురస్కారానికి ఎంపిక చేసింది. మేనేజ్‌మెంట్ విద్య, ఉన్నత విద్యా రంగంలో చేసిన పరిశోధనలు, సేవలకు గుర్తింపుగా ఢిల్లీలో ఆదివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పురస్కారాన్ని ఢిల్లీ మంత్రి రాజ్ కుమార్ చేతుల మీదుగా డాక్టర్ అరుణ్‌కుమార్ అందుకున్నారు. ఆయనను కళాశాల యాజమాన్యం, కోనసీమ జేఏసీ అభినందించాయి.

లక్కీడ్రా విజేతలకు బహుమతుల అందజేత



కూనవరంలో లక్కీడ్రాలో గెలుచుకున్న బహుమతులతో విజేతలు

ఉప్పలగుప్తం: దసరా ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కూనవరం దుర్గాభవానీ ఆలయం వద్ద నిర్వహించిన లక్కీడ్రాలో ఐదుగురు విజేతలకు బహుమతులు అందజేసినట్టు ఆలయ నిర్వాహకులు సోమవారం తెలిపారు. పోలిశెట్టి రాము మొదటి బహుమతిగా వాషింగ్ మెషీన్, మారిశెట్టి రాయుడు రెండో బహుమతిగా రిఫ్రిజిరేటర్, కె.వెంకట ఋషి మూడో బహుమతిగా ఎల్‌ఈడీ టీవీ, ఆకుల తమేష్ నాలుగో బహుమతిగా వెట్ గ్రైండర్, కొండేపూడి శివరామకృష్ణ ఐదో బహుమతిగా మిక్సీ దక్కించుకున్నారని కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రతిభ చాటిన విద్యార్థులు



స్కూల్ గేమ్స్ ఎంపికల్లో సత్తా చాటిన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

ఐ.పోలవరం: తాళ్లరేవు మండలం పటవల హైస్కూల్ గ్రౌండ్స్‌లో ఈ నెల 26న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్, బేస్ బాల్ క్రీడా ఎంపికల్లో జి.వేమవరానికి చెందిన తొమ్మిది మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రతిభ చాటారు. బేస్‌బాల్ అండర్–14 బాలికల విభాగంలో నలుగురు క్రీడాకారులు, సాఫ్ట్‌బాల్ అండర్–14 విభాగంలో ఇద్దరు క్రీడాకారులు వివిధ జిల్లాల్లో జరిగే పోటీల్లో మన జిల్లా తరఫున ఆడనున్నట్లు పాఠశాల హెచ్‌ఎం సలాది నారాయణ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ నల్లా సుదర్శన్, సొసైటీ అధ్యక్షుడు మెండా వెంకన్న, పీసీ కమిటీ చైర్మన్ మెండా బుల్లిరాజు, లంకలపల్లి దుర్గారాణి, చోడిశెట్టి జ్యోతి తదితరులు అభినందించారు.

డ్రైన్‌పై అక్రమ నిర్మాణాన్ని తొలగించాలి



మున్సిపల్ డ్రైన్‌పై నిర్మిస్తున్న కట్టడాన్ని పరిశీలిస్తున్న నారాయణపేట వాసులు

అమలాపురం టౌన్: స్థానిక నారాయణపేటలో మున్సిపల్ డ్రైన్‌ను ఆక్రమించుకుని ఓ వ్యక్తి నిర్మిస్తున్న కట్టడాన్ని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. స్థానికుల ఫిర్యాదు నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు, టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ కట్టడాన్ని సందర్శించి పరిశీలించారు. డ్రెయిన్‌పై సిమెంట్ బల్లలు వేసి మట్టిపోసి మొక్కలు నాటడమే కాకుండా కారు షెడ్డు నిర్మించినట్లు గుర్తించారు. డ్రైన్‌పై అక్రమణలను తొలగించేలా చర్యలు చేపడతున్నట్లు కమిషనర్ అయ్యప్పనాయుడు తెలిపారు.

అవినీతిరహిత సమాజ స్థాపనే లక్ష్యం

అల్లవరం: అవినీతిరహిత సమాజ స్థాపన లక్ష్యమే పౌరుల ప్రథమ కర్తవ్యమని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ బి.వినోద్‌కుమార్ అన్నారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం గూడాల సచివాలయంలో సర్పంచ్ దాకారపు చిరంజీరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లంచం ఇచ్చినా, తీసుకున్నా నేరమని, అన్ని పనుల్లో పారదర్శకత పాటించాలన్నారు. కార్యక్రమంలో రాకుర్తి జయరామకృష్ణారావు, సాక సంపదరావు, జల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో వైద్యులతో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్‌పర్సన్ దోలామణి, ఎంపీపీ భాగ్యలక్ష్మి తదితరులు



లబ్ధిదారులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న ఎంపీపీ శేషగిరిరావు



సీతారామపురంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం

ముమ్మిడివరం: ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ సూరాయి చెరువు సచివాలయ పరిధిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ జి.లోవరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. శిబిరంలో 350 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో పెన్మత్స చిట్టిరాజు, కౌన్సిలర్లు అడబాల సతీష్‌కుమార్, కట్టా ఉమా దుర్గ, బొంతు సత్యశ్రీనివాస్, రెడ్డి శివన్నారాయణ, తాడి నాని, వస్త్రాల వీరన్న, చెల్లి మధు, బుడితి సహదేవుడు, డాక్టర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: మండలంలోని గున్నేపల్లి అగ్రహారం ప్రాథమిక పాఠశాల వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ పందిరి శ్రీహరిరామ్‌గోపాల్‌లు ప్రారంభించారు. శిబిరంలో 385 మందికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాలమూరి బాలకృష్ణ, ఈవోపీఆర్డీ గుబ్బల మల్లికార్జునరావు, కార్యదర్శులు రామశైలజ, అభిలాష్, మాజీ ఉపసర్పంచ్ గోసంగి గోపాలకృష్ణ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగబత్తుల కొండ, నాగాబత్తుల రాము, గోసంగి ఏడు కొండలు పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించిన నగర పంచాయతీ చైర్మన్ ప్రవీణ్‌కుమార్ తదితరులు

అల్లవరం: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలను ప్రతి గ్రామంలో అందిస్తున్నామని ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు అన్నారు. సామంతకుర్రులో సర్పంచ్ సుందరనీడి సాయి అధ్యక్షతన సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పినిపే శ్రీకాంత్, ఎంపీటీసీ కర్రి సత్య, గృహ సారథుల మండల కన్వీనర్ తిక్కా ప్రసాద్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చెద్దళ్ల వాసుదేవడు, గ్రామకమిటీ అధ్యక్షుడు కర్రి శ్రీను, గుంటూరి సత్యనారాయణరాజు, ముత్తాబత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదోళ్లకు వరమని జెడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్ అన్నారు. సోమవారం కోరంగి గ్రామ పంచాయతీ పరిధిలోని సీతారామపురం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 475 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు మందులు, గర్భిణులకు పౌష్టికాహార కిట్లను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెయ్యల మంగేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, తహసీల్దార్ ఎస్.పోతురాజు, ఈఓపీఆర్‌డీ మల్లాడి భైరవమూర్తి, పంచాయతీ కార్యదర్శి పి.రామరాజు, కొపనాతి నాగరాజు, పెయ్యల శ్రీనివాస్, ఆకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. మండలంలోని గున్నేపల్లి అగ్రహారం గ్రామ సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని డాక్టర్ శ్రీకాంత్ సందర్శించారు. శిబిరంలో ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను శ్రీకాంత్ పరిశీలించారు. అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాలమూరి ధర్మపాల్, ఈఓపీఆర్డీ జి.మల్లిఖార్జునరావు, సూపర్‌వైజర్ కామేశ్వరరావు, నాగాబత్తుల ఏడుకొండలు, నాగాబత్తుల రాము, గోసంగి గోపాలకృష్ణ, నాగాబత్తుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పంపు హౌస్ పరిశీలన



అరటికాయలంక వద్ద పంపుహౌస్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అశోక్

యానాం: నియోజకవర్గ పరిధి శివారు దరియాలతిప్ప తదితర ప్రాంతాల్లో సాగునీటి ఎద్దడి తలెత్తడంతో తమ పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని రైతులు ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. పీడబ్ల్యూడీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వీరాస్వామి, సిబ్బందితో కలిసి యానాం–ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వద్ద నెలకొల్పిన అరటికాయలంక పంపు హౌస్‌ను ఎమ్మెల్యే అశోక్ పరిశీలించారు. పిల్లంక వద్ద ఉన్న ఫ్రెంచి కెనాల్ నుంచి అరటికాయలంక వద్దకు వస్తున్న నీరు తక్కువగా ఉండటం తదితర కారణాల నేపథ్యంలో కాలువలు అడుగంటాయన్నారు. ఈ సమస్యపై ఆంధ్రా ఇరిగేషన్ అధికారులతో చర్చించి అధికంగా నీరు వదిలేలా కోరతామన్నారు. అదేవిధంగా పంపుహౌస్ వద్ద మోటార్ల పనితీరును ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఏఓ మునిస్వామి, ఇంజినీర్లు నాగరాజు, జ్యోతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక

ఉప్పలగుప్తం: మండలంలోని గొల్లవిల్లి సీఎస్ఎం కళాశాల విద్యార్థినులు మారిశెట్టి బేబి, నేదునూరి సింధుప్రియ, బడుగు నవ్య జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ కె.బాలాజీ సోమవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను సీహెచ్ ప్రసాదరావు, మోటూరి సుబ్రహ్మణ్యం, సిబ్బంది అభినందించారు.

సంక్షేమ పథకాలతో ఇంటింటా సంతోషం

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- అనాతవరంలో గడప గడపకూ మన ప్రభుత్వం

ముమ్మిడివరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ఇంటింటా సంతోషం వెల్లివిరుస్తుందని టీటీడీ పాలక మండలి సభ్యుడు, ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని అనాతవరంలో సోమవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష తీసుకొచ్చారన్నారు. పేదల కష్టాలను తెలుసుకున్న జగనన్న వారి అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. కుల, మత, వర్గ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడిపూడి శంకరరావు, హితకారిణి సమాజం చైర్ పర్సన్ కాశి బాలమునికుమారి, పెన్మత్స చిట్టిరాజు, కోలా బాబ్జి, జగతా పద్మనాభం, నక్కా సర్వేశ్వరరావు, పులిదిండి గాలంనాథ్, కుముజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అనాతవరంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

ఐ.పోలవరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వల్లే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమివ్వడానికి సాధ్యమైందని టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. పాతయింజరం, జి.వేమవరం సిద్ధార్థ నగర్‌లో, యర్రగరువు, జి.మూలపొలం వెళ్లే మార్గంలో సీఎస్ఆర్ ఓఎన్‌జీసీ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌లను ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ ప్రారంభించారు. జి.వేమవరంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ నియోజకవర్గంలో పూర్తిగా తాగునీటి సమస్య తీర్చేందుకు అధిక నిధులు తెచ్చి పనులు పూర్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజు, ఐ.పోలవరం సర్పంచ్ దంతులూరి రాఘవరాజు, మండల పార్టీ కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు, నల్లా సుదర్శన్, విత్తనాల శ్రీనివాసరావు, ఢిల్లీ నారాయణ, పెమ్మాడి బాబూరావు, కొండేపూడి కృపావరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పాతయింజరంలో వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్

మహిళా సాధికారత కోసం పనిచేయాలి



బేటీ బచావో బేటీ పడావో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శుక్లా, జేసీ నుపూర్ అజయ్ తదితరులు

అమలాపురం రూరల్: బాలికలు, మహిళల సాధికారత కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో ఆయన బేటీ బచావో – బేటీ పడావో(బాలికను రక్షిద్దాం– బాలికను చదివిద్దాం) పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ దేశంలో క్షీణిస్తున్న బాలల లింగ నిష్పత్తిని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. లింగ నిష్పత్తిని పెంచడం, ఉన్నత విద్యలో బాలికల డ్రాప్ అవుట్ రేటును తగ్గించడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాలికలు, మహిళల సాధికారిత కోసం ప్రజలను చైతన్య వంతులను చేయాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జీవీ సత్యవాణి, జిల్లా విద్యాశాఖ అధికారి కమలకుమారి, జిల్లా వైద్యాధికారి దుర్గారావు దొర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

తాళ్లరేవు: ఉపాధ్యాయులందరూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని రాష్ట్ర సైన్స్ టాస్క్‌ఫోర్స్ అధికారి షాజీనా పర్వీన్ అన్నారు. సోమవారం స్థానిక శ్రీమతి నామన వెంకాయమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ఆమె నేతృత్వంలోని బృందం పరిశీలించింది. ల్యాబ్ నిర్వహణకు సంబంధించిన పత్రాలు పరిశీలించిన అనంతరం విద్యార్థులను ప్రశ్నించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, స్కూల్ హెచ్ఎం జొన్నాడ ఆశాలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తాళ్లరేవు హైస్కూల్‌లోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న సైన్స్ టాస్క్‌ఫోర్స్ అధికారి షాజీనా పర్వీణ్

దేశ సమైక్యతకు నిదర్శనం అమృత కలశయాత్ర



ఢిల్లీలో జరిగిన అమృత్ కలశయాత్రలో పాల్గొన్న వినయ్ తదితరులు

యానాం: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నా మట్టి–నా దేశం కార్యక్రమం దేశ సమైక్యతకు నిదర్శనంగా నిలుస్తుందని లంక వినయ్ అన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలో జరిగిన అమృత కలశ యాత్ర, అమృత్ మహోత్సవ్ ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే భారతం–శ్రేష్ఠ భారతం భావనను ఈ కార్యక్రమం సాకారం చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి సేకరించిన మట్టితో ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం సమీపంలో అమృతవాటికను నిర్మాణం చేయనున్నారన్నారు.

లక్ష్మీనృసింహుని సన్నిధిలో డీఎస్పీ

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో సోమవారం కొత్తపేట డీఎస్పీ కె.వెంకటరమణ కుటుంబ సమేతంగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ప్రధాన అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు వారికి ఆశీర్వచనాలు పలికారు. స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాన్ని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ అందజేశారు.

చెకుముకితో శాస్త్రీయ విజ్ఞానం

అమలాపురం టౌన్: జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సంబరాలతో శాస్త్రీయ విజ్ఞానం వెలుగులోకి తెస్తోందని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎంప్లాయిస్ హోమ్‌లో జన విజ్ఞాన వేదిక చెకుముకి సంబరాల పోస్టర్లను ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు సోమవారం ఆవిష్కరించి ప్రసంగించారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ నవంబర్ 10న పాఠశాల స్థాయి, 30న మండల, పట్టణ స్థాయి, వచ్చే జనవరి 27, 28 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో చెకుముకి సంబరాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో వేదిక జిల్లా సైన్స్, టెక్నాలజీ కన్వీనర్ రామప్రసాద్, పట్టణ గౌరవాధ్యక్షుడు దంగుడుబియ్యం శ్రీరామమూర్తి, కార్యదర్శి బీఎస్ఆర్ అప్పారావు, పట్నాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



చెకుముకి సంబరాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు తదితరులు

ఎన్నికల హామీలు వంద శాతం అమలు

అల్లవరం: ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను తుచా తప్పకుండా వంద శాతం అమలు చేసి ప్రజల ముందుకు వస్తున్నామని మంత్రి విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్ అన్నారు. మొగళ్ళమూరులో సోమవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని లబ్ధిదారులకు వివరించారు. గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, సర్పంచ్‌లు రాకాపు విజయలక్ష్మి, రాయుడు విష్ణు, ఎంపీడీఓ కృష్ణమోహన్, బర్రే సీతారత్నం, ఎంపీటీసీలు మాకే కృష్ణమూర్తి, రాజేశ్వరి, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ, గృహసారథుల మండల కన్వీనర్ తిక్కా ప్రసాద్, కోఆప్షన్ సభ్యులు పల్లి జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ని అందిస్తున్న శ్రీకాంత్

సకల హంగులతో బస్టాండ్ ఆధునీకరణ

అమలాపురం రూరల్: అమలాపురం ఆర్టీసీ బస్టాండ్‌ను సకల హంగులతో ఆధునీకరించనున్నట్లు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఆర్టీసీ కార్గో డెలివరీ ప్రచారం మాసోత్సవాల్లో భాగంగా సోమవారం ఆయన అమలాపురం ఆర్టీసీ బస్ స్టేషన్‌ను సందర్శించారు. కార్గో కౌంటర్‌ను తనిఖీ చేసి ప్రయాణికులతో మాట్లాడి ఆర్టీసీ సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ ఆధునీకరణ పనులపై ఇంజినీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడారు. ప్రయాణికులకు అన్ని వసతులు అందేలా పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈడీ గోపినాథ్‌రెడ్డి, ఆర్ఎం ఆర్‌వీఎస్ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ సివిల్ ఈఈ మధుసూదనరావు, డీఎం చల్లా సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

ఉపాధి పనులపై గ్రామసభ

అల్లవరం: మండలంలోని బోడసకుర్రులో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన సోమవారం ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించే ఉపాధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వంద రోజుల పాటు పని దినాలు కల్పించడమే కాకుండా రైతులకు అవసరమైన వ్యవసాయ పనులు నిర్వహించడానికి తీర్మానం చేశామన్నారు. ఉపాధి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీనుబాబు, ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, దొమ్మేటి శివస్వామి, పరమేష్, చింతం శ్రీను, కార్యదర్శి దుర్గా శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ బొంతు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ విజయలక్ష్మి

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ఉప్పలగుప్తం: మండలంలోని గొల్లవిల్లి పంచాయతీ ఇందిరానగర్ దళితపేటలో రూ.5 లక్షల ఎంపీ ల్యాడ్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు సోమవారం సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంగ కనకదుర్గ, సొసైటీ అధ్యక్షులు మారిశెట్టి పుండరీకాక్షుడు, పంచాయతీ వార్డు సభ్యులు పరమట సత్యనారాయణ, జనిపే మహాలక్ష్మి, చప్పిడి శ్రీనివాసరావు, జొన్నాడ చిన్ని, డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



గొల్లవిల్లిలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీదుర్గ